07-06-2025
శనివారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 250 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## ప్రపంచంలో ఎత్తైన ప్రాజెక్టు ప్రారంభం

**'కశ్మీర్-కన్యాకుమారి' కల నిజమైంది.. ప్రధాని మోదీ**

కశ్మీరు దేశంలోని ఇతర ప్రాంతాలకు కలుపుతూ రైల్వే లింక్ పూర్తిచేయడం చరిత్రాత్మకమని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఇవాళ చినాబ్ బ్రిడ్జి, వందే భారత్ రైలు ప్రారంభించి మాట్లాడారు. 'ఉధంపూర్ శ్రీనగర్ బారాముల్లా రైల్ లింక్ (USBRL) ప్రాజెక్టు పూర్తవడం సంతోషకరం. లక్షల మంది కల నెరవేరింది. భారత ఏకత్వం, సంకల్పానికి ఈ ప్రోగ్రామ్ నిదర్శనం. ఇన్నాళ్లు కశ్మీర్‌కన్యాకుమారి అనేవాళ్లం. ఇప్పుడు అది నిజమైంది' అని వ్యాఖ్యానించారు.

జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 6 :

ప్రపంచంలోనే అతి ఎత్తయిన ఐకానిక్ చినాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. తద్వారా రైల్వే బ్రిడ్జిని జాతికి అకితం చేశారు. అదేవిధంగా కట్రా నుంచి కశ్మీర్ కు వందేభారత్ రైలుకు జెండా ఊపడం ద్వారా ఆ వంతెన అందుబాటులోకి వచ్చింది. దేశంలోనే మొట్టమొదటి సారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెన (కేబుల్ బ్రిడ్జి)ని కూడా మోదీ ప్రారంభించారు. వందేభారత్ రైలు ప్రారంభంతో కాట్రా, శ్రీనగర్ మధ్య దూరం తగ్గనుంది. కేవలం మూడు గంటల్లోనే రైలు చేరుకుంటోంది. ఈ కార్యక్రమంలో జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చినాబ్, అంజీ వంతెనలపై పరుగులు తీసిన వందేభారత్ రైలులో మోదీ ప్రయాణించారు. అనంతరం మోదీ కట్రాలో బహిరంగ ర్యాలీలో పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత ప్రధాని జమ్మూకశ్మీర్ లో పర్యటించడం ఇదే తొలిసారి.. దీంతో భారీ స్థాయిలో భద్రతా బలగాలను మోహరించారు.కట్రా నుండి శ్రీనగర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు లోకో పైలట్ రాంపాల్ శర్మ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, భారత రైల్వే కార్మికులు ఒక పురాతన కలను నెరవేర్చుకున్నందుకు ఇది మనందరికీ గర్వకారణమైన క్షణం. ముఖ్యంగా రైలు ఇంజనీర్ల సంకల్పం, భక్తి, అంకితభావం ద్వారా ఇది సాధ్యమైంది. ఇది సాధారణమైన, సులభమైన పని కాదు. ఈ మార్గం చాలా సవాలుతో కూడుకున్నది. ఈ వందే భారత్ రైలు అన్ని ఆధునిక సేవలతో నిండి ఉంది. ఈ రైలు 12 నెలలు నడుస్తుందని అన్నారు.గతంలో శ్రీనగర్ నుంచి ఆరు గంటలు..

...మిగతాది 2 లో

## మహిళా సంఘాలకు రూ. 54.70 కోట్లు




**శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బోర్డు(YTDA) ఆధ్వర్యంలో విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేయడమే కాకుండా దాన్ని దేశంలోనే ఒక గొప్ప యూనివర్సిటీగా గుర్తింపు తెస్తాం. టీటీడీ నిర్వహిస్తున్న తరహాలో గోశాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలను వైటీడీఏ ఆధ్వర్యంలో విశిష్ట సేవలను అందించే విధంగా అభివృద్ధి చేస్తాం.**

- తుర్కపల్లిలో సీఎం రేవంత్ పర్యటన పలు పనులకు శంకుస్థాపనలు

జయభేరి, యాదాద్రి :


యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిర్మలాపురంలో ప్రజాపాలనప్రగతిబాట బహిరంగ సభ జరిగింది. ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. తిరుమల తిరుపతి దేవస్థానంఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టుగానే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీని, విద్యా సంస్థలను యూనివర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో టీటీడీ ఏ విధంగా సేవలు అందిస్తుందో అదే తరహాలో తెలంగాణలో యాదగిరిగుట్ట రాణించాలన్న ఉద్దేశంతో యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధి బోర్డు ద్వారా విశిష్ట సేవలు అందించేలా తీర్చిదిద్దుతామని అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గంలోని తిరుమలాపురంలో 'ప్రజాపాలన - ప్రగతిబాట' కార్యక్రమంలో భాగంగా గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో పాటు మొత్తంగా 1,051.45 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ.. "శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బోర్డు(YTDA) ఆధ్వర్యంలో విద్యా సంస్థలను యూనివర్సిటీ

...మిగతాది 2 లో

## చీకట్లో మృగాడి ఎన్‌కౌంటర్!

**చిన్నారి అత్యాచార ఘటనలో అంతిమ తీర్పు..**



జయభేరి, లక్నో, జూన్ 6 :

ఉత్తరప్రదేశ్‌లోని అలంబాగ్ ప్రాంతంలోని చందానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఓ కుటుంబం నివాసం ఉంటోంది. వీరి రెండున్నర ఏళ్ల బాలిక గురువారం ఉదయం అదృశ్యమైంది. చుట్టుపక్కల వెతికిన తల్లిదండ్రులకు మెట్రో వంతెన కింద అపస్మారక స్థితిలో చిన్నారి పడి ఉండటం గమనించారు. వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చిన్నారిపై లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారించారు.దీంతో బాధిత బాలిక తల్లిదండ్రులు అలంబాగ్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన 5 పోలీసు బృందాలు దర్యాప్తు ప్రారంభించాయి. సంఘటనా స్థలానికి చేరుకుని.. అక్కడి సమీపంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుడిని దీపక్ వర్మ (26)గా పోలీసులు గుర్తించారు. నిందితుడు వినియోగించిన స్కూటర్ నంబర్ ఆధారంగా వివరాలు సేకరించి, అతడిపై రూ. లక్ష రివార్డు ప్రకటించారు.

గురువారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి తెల్లటి స్కూటర్‌పై అక్కడికి వచ్చాడని, మెట్రో స్టేషన్ లిఫ్ట్ వెనుకకు బాలికను తీసుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సెంట్రల్ జోన్) ఆశిష్ శ్రీవాస్తవ తెలిపారు.ఈ దారుణ ఘటన జరిగిన 24 గంటల్లోపు నిందితుడు శుక్రవారం తెల్లవారుజామున అలంబాగ్ కంటోన్మెంట్‌లోని దేవి ఖేడా ప్రాంతంలో ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిందని తెలిపారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు లొంగిపోవాలని మొదట ఆదేశించారు. అయితే నిందితుడు పారిపోయేందుకు పోలీసులపై కాల్పులు జరిపాడు. దీంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపినట్లు పోలీస్ అధికారి తెలిపారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన నిందితుడ్ని లోక్‌బంధు ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు చెప్పారు. తరచూ నేరాలకు పాల్పడే దీపక్ వర్మపై ఇప్పటికే పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు నమోదైనట్లు ఆశిష్ శ్రీవాస్తవ వెల్లడించారు. బాధిత చిన్నారి ప్రస్తుతం కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీలో చికిత్స పొందుతోందని, బాలిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆయన చెప్పారు.



## కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా చెప్పని ఈటల

జయభేరి, హైదరాబాద్, జూన్ 6:

క్యాబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం ప్రారంభించామని.. నిధుల విడుదల తప్ప ఇతర విషయాల్లో ఆర్థిక శాఖ ప్రమేయం లేదని కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు 113వ సాక్షిగా హాజరైన మాజీ మంత్రి ఈటల రాజేందర్ తో మొదట అంతా నిజమే చెప్తానని ప్రమాణం చేయించిన తర్వాత పలు ప్రశ్నలు అడిగారు. మేడిగడ్డ అన్నారం

...మిగతాది 2 లో

## తొక్కిసలాటలో అన్నీ కన్నీటి గాథలే



జయభేరి, బెంగళూరు, జూన్ 6 :

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవంలో చిన్నస్వామి స్టేడియం వద్ద చోటు చేసుకున్న తొక్కిసలాటలో 11 మంది మృత్యువాత పడిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఒక్కొక్కరిది ఒక్కో కన్నీటి గాథ. వీరిలో తమిళనాడులోని తిరుప్పూర్ జిల్లా ఉడుమలైకు చెందిన వివేకానంద విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ కామాక్షి దేవి (28) కూడా ఉన్నారు. అవివాహిత అయిన కామాక్షి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకి

...మిగతాది 2 లో

## హోండా కారులో మంటలు.. ప్రయాణికులు క్షేమం



జయభేరి, హైదరాబాద్ :

దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి పై హోండా సివిక్ కార్ లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. హుటాహుటిన ఫైర్ సిబ్బంది చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈనేపథ్యంలో కేబుల్ బ్రిడ్జిపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

మొదటిపేజీ తరువాయి

## సంఘాలకు రూ. 54.70 కోట్ల

స్థాయికి అభివృద్ధి చేయడమే కాకుండా దాన్ని దేశంలోనే ఒక గొప్ప యూనివర్సిటీగా గుర్తింపు తెస్తాం. టీటీడీ నిర్వహిస్తున్న తరహాలో గోశాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలను వైటీడీఏ ఆధ్వర్యంలో విశిష్ట సేవలను అందించే విధంగా అభివృద్ధి చేస్తాం. యాదగిరిగుట్ట పై భక్తులు నిద్రించాలన్న సంప్రదాయాన్ని పునరుద్ధరించడమే కాకుండా తరతరాలుగా పిలుచుకున్న యాదగిరిగుట్ట పేరును తిరిగి పెట్టుకున్నాం. 60 కేజీల బంగారంతో స్వామి వారి విమాన స్వర్ణ గోపురం నిర్మాణం పూర్తి చేసుకున్నాం. ఆలేరు ప్రజల చిరకాల వాంఛ గంధమల్ల ప్రాజెక్టును గత ప్రభుత్వంలో పూర్తి చేయలేదు. గత పదేండ్లలో నల్గొండలో ఏ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. ఆలేరుకు తాగునీరు సాగునీరు ఇవ్వలేదు. గత పదేండ్లు గంధమల్ల ప్రాజెక్టును పడావు పెడితే, ఇప్పుడు గ్రామాలు ముంపునకు గురికాకుండా దాన్ని చేపడుతున్నాం. గంధమల్లకు ఎక్కడి నుంచి నీరివ్వాలో తెలుసు. దాన్ని పూర్తిచేస్తాం. గోదావరి జలాలతో మూసీ నదిని ప్రక్షాళన చేస్తామంటే కొందరు అడ్డంపడుతున్నారు. ఆరు నూరైనా మూసీ నది ప్రక్షాళన చేసి తీరుతామని గతంలో చెప్పడం జరిగింది. చేసి తీరుతాం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నిన్న కేబినేట్ సమావేశంలో చర్చించాం. సమస్యలను ఒక కొలిక్కి తెచ్చాం. ఆ విషయంలో ఉద్యోగులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని, గత పదేండ్లలో ఏనాడైనా మొదటి తారీఖున జీతాలు పడ్డాయా, ఆనాడు జీతాలు చెల్లించలేనివారు ఈ రోజు మాట్లాడుతున్నారు” అని ముఖ్యమంత్రి అన్నారు. ఆలేరు నియోజకవర్గం మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద 54.70 కోట్ల రూపాయల చెక్కును ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులకు అందించారు. పలువురు లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్ లు, ముఖ్య నాయకులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.
తన పర్యటనలో భాగంగా సీఎం రూ. 1051.45 కోట్లతో పలు పనులకు శంకుస్థాపనలు చేసారు.

**ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన పనుల వివరాలు:**
రూ. 574.56 కోట్లతో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన. రూ.183 కోట్లతో మెడికల్ కాలేజీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, రూ.25.50 కోట్లతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని వార్డులో వాటర్, డ్రైనేజీ, సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం. రూ.7.50 కోట్లతో కొలనుపాక గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం రూ.6 కోట్లతో కాల్వపల్లి గ్రామంలో హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం రూ.8.25 కోట్లతో మోటకొండూరు మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ నిర్మాణం. రూ. 22.75 కోట్లతో దాతర్పల్లి గ్రామంలో 20 వేల మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్ల నిర్మాణం. రూ. 21.14 కోట్లతో ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లో బీటీ రోడ్ల నిర్మాణం. రూ.2.75 కోట్లతో ఆలేరు మార్కెట్ కమిటీలో 2500 మెట్రిక్ సామర్థ్యం గల గోడౌన్ల నిర్మాణం.

## ప్రపంచంలో ఎత్తైన ప్రాజెక్టు ప్రారంభం

ఒక్కోసారి 12 గంటల సమయం పట్టేది. కాని ఇప్పుడు మూడు గంటల్లోనే కట్రాకు చేరుకోవచ్చు. అంతేకాకుండా వర్షాకాలంలో రోడ్డు మార్గంలో ప్రయాణం చేయడం చాలా కష్టం.. ఎలాంటి వాతావరణ పరిస్థితుల్లో కూడా ఇప్పుడు ఈ మార్గంలో ప్రయాణం చేయవచ్చు. ప్రపంచంలోనే ఎత్తయిన చినాబ్ రైల్వే బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు మోదీ . ఉధంపూర్‌శ్రీనగర్‌బారాముల్లా రైల్వే లింక్ ప్రాజెక్టులో భాగంగా చినాబ్ నది నుంచి 359 మీ. ఎత్తులో ఈ వంతెనను నిర్మించారు. నిర్మాణానికి కేంద్రం రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. ఈ వంతెన ప్రారంభోత్సవంతో.. భారత రైల్వే నెట్‌వర్క్‌తో జమ్మూకశ్మీర్ పూర్తిగా అనుసంధానం అయ్యింది. ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తా ప్రపంచానికి తెలిసిందన్నారు మోదీ. రక్షణరంగంలో ఆత్మ నిర్భర్ భారత్‌కు ఇది నిదర్శనమన్నారు. రక్షణరంగంలో ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాల్లో భారత్ నెంబర్‌వన్ కాబోతుందన్నారు. బ్రిటీష్‌వారు చేయలేని పని మోడీ చేశారు. ఈ నేపథ్యంలోనే, ఈ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశంసిస్తూ, బ్రిటిష్ వారు చేయలేని పనిని ప్రధాని మోదీ పూర్తి చేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రారంభమైనప్పుడు 8వ తరగతిలో ఉన్నానని, ఇప్పుడు తనకు 55 ఏళ్లు అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల జమ్మూ కాశ్మీర్ చాలా ప్రయోజనం పొందుతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ప్రజలు చాలా ప్రయోజనాలను పొందబోతున్నారు. చీనాబ్ వంతెన రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుంది. ఈ కల చాలా దశాబ్దాలుగా కనిపిస్తోందని ఒమర్ అన్నారు. బ్రిటిష్ వారు కూడా దీని గురించి కలలు కన్నారు. కానీ, బ్రిటిష్ వారు పూర్తి చేయలేనిది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో నెరవేరిందని అన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తుందని ఒమర్ అబ్దుల్లా అన్నారు. దీని వల్ల రాష్ట్ర రైతులకు, ముఖ్యంగా ఆపిల్ వ్యాపారం చేసే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పుడు కాశ్మీర్‌లో పండించే ఆపిల్లు దేశంలోని వివిధ ప్రాంతాలకు సులభంగా చేరుకోగలవు. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని కూడా మెరుగుపరుస్తుంది. దీనివల్ల ఆదాయం పెరగడమే కాకుండా యువతకు ఉపాధి కూడా లభిస్తుందని ఆయన అన్నారు.

**చీనాబ్ బ్రిడ్జి ప్రత్యేకతలు..**
చీనాబ్ బ్రిడ్జి కశ్మీర్‌లో పర్యాటకానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని అంచనాలు ఉన్నాయి. ఈ బ్రిడ్జిని నది సాధారణ నీటిమట్టానికి 359 మీటర్ల ఎత్తులో నిర్మించారు. జమ్మూకశ్మీర్, రియాసి జిల్లాలోని బక్కల్, కౌరి గ్రామాలను ఈ బ్రిడ్జి అనుసంధానిస్తుంది. భూకంపాలతో పాటు వరదల వంటి వాటిని తట్టుకుని సైతం నిలబడేలా దీన్ని నిర్మించారు. పారిస్‌లో ఉన్న ఈఫిల్ టవర్ కంటే ఈ బ్రిడ్జి 35 మీటర్ల ఎత్తు ఎక్కువగా ఉంటుంది. ఈ బ్రిడ్జి నిర్మాణానికి 2.86 కోట్ల కిలోల స్టీల్‌ను వాడారు. మైనస్ 10 డిగ్రీల నుంచి 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల్లోనూ ఈ బ్రిడ్జిని ఉపయోగించవచ్చు. ఈ బ్రిడ్జి మొత్తం 1.31 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇందుకుగానూ కేంద్ర సర్కారు రూ.1,486 కోట్లు ఖర్చు చేసింది. ఈ వంతెన జీవితకాలం దాదాపు 120 ఏళ్లు అని ఇంజినీర్లు చెప్తున్నారు. దీనిపై గరిష్ఠంగా 100కి.మీ. వేగంతో రైలు వెళ్లే అవకాశం ఉంది. జమ్మూకశ్మీర్‌ను రైల్వే నెట్ వర్క్‌తో అనుసంధానించాలన్నది వందేళ్ల క్రితం నుంచి ఉన్న కల. మన దేశాన్ని బ్రిటిషర్లు పరిపాలిస్తున్న కాలంలోనే దీనికి పునాది వేసినప్పటికి ఇప్పటివరకు ఆ కల నెరవేరలేదు. 1905లో బ్రిటిషర్లు ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను పరిశీలించగా, రైల్వే లైన్ నిర్మాణానికి నాటి మహారాజా ప్రతాప్ సింగ్ కూడా ఒప్పుకున్నారు. అయినప్పటికీ పలు కారణాల వల్ల ఈ ప్రాజెక్టు ముందుకు సాగలేదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చాలాసార్లు ఈ రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. ఆ కల ఇప్పుడు నెరవేరుతోంది. ఈ బ్రిడ్జి ద్వారా రైల్వే నెట్ వర్క్‌తో జమ్మూకశ్మీర్ లింక్ అవుతుంది.

## తొక్కిసలాటలో అన్నీ కన్నీటి గాధలే

వీరాభిమాని. ఆమె తల్లిదండ్రులకు ఏకైక కుమార్తె. బెంగళూరు రామమూర్తినగర్‌లో ఉంటూ అమెజాన్ ఇండియా కంపెనీలో పని చేస్తున్నారు. సంఘటన జరిగిన రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు క్రికెటర్లను చూసేందుకు కామాక్షి కూడా వెళ్లింది. అయితే ఆ రోజు ఆఫీస్‌కి వెళ్లిన కామాక్షి క్రికెటర్లను చూసేందుకు మధ్యాహ్నం నుంచి సెలవు కోరి.. షిఫ్ట్ మధ్యలోనే స్టేడియంకి వెళ్లింది. విరాట్ కోహ్లీ అభిమాని అయిన కామాక్షి ఆన్‌లైన్‌లో ఎంట్రీ పాస్‌లు అందుబాటులో లేనప్పటికీ చిన్నస్వామి స్టేడియంకి బయల్దేరి వెళ్లింది. స్టేడియంలోకి వెళ్లేందుకు పాస్ తీసుకోవాలనే తొందరలో తన ల్యాప్‌టాప్, బ్యాగ్‌ను కూడా డెస్క్‌లోనే వదిలేసింది. మెట్రోలో బయల్దేరిన కామాక్షి.. స్టేడియంకి వెళ్తున్నట్లు మెసేజ్ చేసింది. అదే ఆమె చివరి మెసేజ్. అయితే అనుకోకుండా స్టేడియంలో జరిగిన తొక్కిసలాటలో కిందపడిపోయి ప్రాణాలు విడిచింది. కామాక్షి మృతి చెందిన విషయం ఓ ఆసుపత్రి నుంచి కాల్ వచ్చిన తర్వాతే తమకు తెలిసిందని కొలిగ్ ఒకరు మీడియాకు తెలిపారు. దీంతో వెంటనే ఆస్పత్రికి చేరుకున్నామని అన్నారు. కామాక్షి మృతదేహం గురువారం మధ్యాహ్నం స్వస్థలం ఉడుమలైకు తీసుకొచ్చారు.

**తొక్కిసలాటలో పోలీసుల లాఠీచార్జి..**
స్టేడియంకి కొంతమంది స్నేహితులతో కలిసి వచ్చిన పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి ప్రశాంత్ శెట్టి మాట్లాడుతూ.. మేము RCB జట్టును చూడటానికి వచ్చాము. ఫంక్షన్ కోసం టిక్కెట్లు కొన్నాను. కానీ స్టేడియంలోకి కూడా ప్రవేశించలేకపోయాను. ఇంతలో పోలీసులు అకస్మాత్తుగా అన్ని రోడ్లను బ్లాక్ చేసి, వేదికకు అన్ని ప్రవేశ ద్వారాలను మూసివేశారు. అకస్మాత్తుగా వారు ప్రధాన ద్వారం దగ్గర లాఠీ ఛార్జ్ చేయడం ప్రారంభించారు. మేము ఏం తప్పు చేసామో అప్పులు మాకు అర్థం కాలేదు. అభిమానుల్ని ఫంక్షన్ కి ఆహ్వానించారు. మేం టిక్కెట్లు కొన్నాం. కానీ చివరికి లాఠీలతో కొట్టారు. దుర్భాషలాడారు. మాలాంటి అది నిజంగా అభిమానులకు భయంకరమైన రోజని ప్రశాంత్ శెట్టి అన్నారు.

# మితిమీరిన ఉత్సాహం తగ్గాలి

**తొక్కిసలాటతో తప్పేవరిది? జనం ఇంతగా ఎగబడుతున్నారేంటి? చదరపు మీటరుకు ఏడుగురు కన్నా ఎక్కువ మంది ఉంటే పరిస్థితి ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు.**




పుష్ప 2 రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగి ఒక మహిళ మృతి చెందగా... ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడి ఇప్పటికీ కోలుకోలేదు. ఇక వైకుంఠ ఏకాదశి రోజున తిరుపతిలో తొక్కిసలాట జరిగి టీటీడీ చరిత్రలోనే అతి భారీ ప్రాణ నష్టం సంభవించింది. ఆరుగురు ఏకంగా వైకుంఠం చేరుకున్నారు. ఇక మహా కుంభమేళాలో కూడా సరిగ్గా ఇలాంటి తొక్కిసలాటల్లోనే పదుల సంఖ్యలో ప్రాణాలు పోయాయి. ఇప్పుడు చూస్తే ఆర్సీబీ గెలిచిందన్న సంతోషంలో బెంగళూరు చిన్నసామి స్టేడియంలో విజయోత్సవాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. 33 మంది వరకూ గాయ పడ్డారు. ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్లకు ప్రభుత్వం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇది కేవలం 30 నలభై వేల మంది మాత్రమే పట్టేంత చిన్న స్టేడియం. లక్షలాది మంది రావడంతో అంతా రసాబాస అయిపోయింది. చిన్నబిడ్డ నలిగిపోవడంతో పాటు ఒకరికి కత్తిపోట్లంటే పరిస్థితేంటో ఊహించుకోవచ్చు. ఇప్పుడున్న రోజుల్లో ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతూ ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరం. ఎందుకంటే ఇప్పుడు అంతగా ఎగబడాల్సిన అవసరమే లేదు. నిజానికి ఐపీఎల్ అన్నది చాలా చాలా చిన్న విషయం. ఎందుకంటే అది ఏం పెద్ద ట్రోఫీ కాదు. కాకుంటే ఇక్కడ కన్నడ జనం ఎన్నో ఎదురు చూపుల తర్వాత వచ్చిన కప్పు కావడం.. కోహ్లీ ఫ్యాన్స్ కి ఇదొక పండగ రోజే కాదనడం లేదు. కానీ ఇలాంటి ప్రాంతాలకు వెళ్లడంలో ప్రజలదే తప్పనుకోవాలి. గతంలో తమ అభిమాన నాయకుడ్నికావచ్చు, క్రికెటర్నికావచ్చు దగ్గర్నుంచి చూసే ఛాన్స్ ఉండక పోయేది. అదే ఇప్పుడు ఎల్ఈడీ స్క్రీన్లు వచ్చేశాయ్. ఇంట్లో కూడా పెద్ద ఎత్తున బుల్లి తెరలు పెట్టుకుని. డైరెక్ట్ లైవ్ ఎక్స్ పీరియన్స్ ట్రై చేయొచ్చు. పుష్ప 2 విషయమే తీసుకుంటే ఇప్పుడున్న పైరసీ ఓటీటీ మానియాలో అంతగా సినిమా చూడ్డానికి ఎగబడ్డమేంటి? అది కూడా ప్రీమియర్ షో చూడ్డానికి పోటీపడ్డం ముమ్మాటికీ తప్పే. ఇందులో ఆ కుటుంబం తప్పే ఎక్కువ అని భావించాల్సి ఉంటుంది. ఇక తిరుమలలో ఇదే వైకుంఠ ద్వారా దర్శనానికి పది రోజుల పాటు అవకాశముంటుంది. ఎప్పుడైనా వెళ్లొచ్చు. కానీ జనం ఎగబడ్డంతో అక్కడా పరిస్థితి అదుపుతప్పింది. ఇప్పుడు టీటీడీ ఎన్నేసి లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చినా.. పోయిన వారి ప్రాణాలు తిరిగొస్తాయా? అయిన వారిని పోగొట్టుకున్న కుటుంబాల వెత తీరుతుందా? ఇక కుంభమేళా పరిస్థితి కూడా అంతే.. అదే పనిగా పర్వదినాలపుడు వెళ్లడం సరి కాదు. కానీ జనం ఎగబడి భారీ ఎత్తున ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో కనీ వినీ ఎరుగని రీతిలో.. ఢిల్లీ రైల్వే స్టేషన్లో కూడా తోపులాట జరిగి జనం మృతి చెందారంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. అంత పిచ్చి చాదస్తమేంటి? మహా కుంభమేళాకు వెళ్లని వాళ్లు బతికి ఉంటే వెళ్లిన వాళ్లు చనిపోవడాన్ని ఏమని అర్థం చేసుకోవాలి???ఇప్పుడు చూస్తే చిన్నస్వామి స్టేడియం విషయం. అంతగా ఎగబడ్డంలో పబ్లిక్ దే తప్పుగా భావించాలి. ఇప్పటి రోజుల్లో పది మంది గుమిగూడే చోటకు వెళ్లడంలో వారి వారిదే తప్పు అవుతుంది. అంతగా ఎగబడాల్సిన అవసరం ఏముంది? ఇప్పుడా 11 మంది మృతుల్లో ఎందరు తల్లిదండ్రుల ఆశాజ్యోతులైన కుర్రాళ్లుంటారు? వారిని కోల్పోయిన ఆ పేరెంట్స్ కడుపుకోత ఎంతిచ్చి రుణం తీర్చుకోగలం. ఇలాంటి మానసిక స్థితి పూర్తిగా తప్పు. ఇదే కోహ్లీ తనను చూడ్డానికి జనం రావాలనుకుంటాడు, కానీ ఇలా ఎవర్నో చూడ్డానికి ఎగబడడు. కోహ్లీని చూస్తే ఏమొస్తుంది? తన కోసం జనం చచ్చేంతగా ఎగబడ్డాడని అతడనుకోవడం మినహా మరేదైనా లాభం ఉంటుందా? అతడి సంగతి అలా ఉంచితే ఇపుడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యుల కడుపుకోత తీర్చేవారెవరు? ఈ దిశగా వీరంతా ఎందుకు ఆలోచించడం లేదు!!!ఒక్కోసారి క్రౌడ్ ఎగబడితే అక్కడున్న పోలీస్ సపోర్ట్ కూడా సరిపోదు. ఇక్కడే కాదు ఎక్కడైనా సరే పోలీసు సిబ్బంది ఎంత మంది జనం ఉన్నారో అంత మందికి సరిపడా ఉండరు. ఇలా ఎగబడితే వాళ్లు కూడా చేతులెత్తేయడం ఖాయం. ఏదైనా ఒక కార్యక్రమానికి ప్రజలు ఎంత మంది హాజరవుతారన్న అంచనా లేకపోవడం, దానికి తగ్గట్టు నిర్వాహకులు లేదా అధికారులు ఏర్పాట్లు చేయకపోవడం ఈ తొక్కిసలాట మరణాలకు కారణం అవుతున్నాయి. అంచనాకు మించి జనాలు వస్తే వారు రావడానికి, వెళ్లడానికి తగిన ద్వారాలు ఏర్పాటు చేయలేకపోవడం, క్యూ పద్ధతిని అమలు చేయడంలో విఫలం కావడం, పోలీసుల నియంత్రణా లోపాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఏదైనా ఒక ఉత్సవం లేదా సభ జరిగినప్పుడు టపాసులు పేలడం దగ్గర నుంచి ఏదైనా పెద్ద శబ్దాలు వస్తే అక్కడ గుమికూడిన ప్రజల్లో భయాందోళనలు కలుగుతుంటాయి. అదే సమయంలో ఏదైనా వదంతి వ్యాప్తి చెందితే ప్రజలు ఒక్కసారిగా భయంతో పరుగులు తీయడం జరుగుతుంది. అలాంటి అవాంఛనీయ కదలికలు తొక్కిసలాటకు కారణమవుతున్నాయి. చాలా సందర్భాల్లో ఈ వదంతుల కారణంగా భయపడి పరుగులు తీయడం ద్వారా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు నమోదు అవుతున్నాయి. ఏదైనా సభకు లేదా ఉత్సవాలు, జాతరలకు లక్షలాదిగా తరలి వచ్చే ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంలో నిర్వాహకులు తప్పులు చేస్తుంటారు. బలహీనమైన బారికేడ్లు ఏర్పాటు చేయడం, సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించకపోవడం, నాణ్యత లేని తాత్కాలిక నిర్మాణాలు చేయడం వల్ల అవి కూలడం వంటి ఘటనల వల్ల కూడా తొక్కిసలాటలు జరుగుతున్నాయి. నిజానికి బెంగళూరు పోలీసులు చాలా చాలా స్ట్రిక్ట్. స్పీడ్ లిమిట్ పెరిగితే వేగంగా దూసుకెళ్తున్న బండ్ల మీద లాఠీలు విసురుతారు. అలాంటి పోలీసుల వల్ల కూడా ఈ తొక్కిసలాట కంట్రోల్ కాలేదంటే పరిస్థితి ఊహించుకోవచ్చు. ఇప్పుడు కోహ్లీని చూడ్డానికి ఎగబడ్డారు సరే. మరి ఆయన్ను చూడ్డానికే వీరు లేరు. అలాంటి పరిస్థితి తెచ్చుకోవడం తప్పు.. కోహ్లీ కావచ్చు అతడి టీమ్ మేనేజ్మెంట్ కావచ్చు టీమ్ మెంబర్స్ కావచ్చు.. పోలీసుల తప్పు కూడా ఉండక పోవచ్చు. అంతగా ఎగబడ్డ జనానిదే అవుతుందని అంటారు సామాజికవేత్తలు.

**ఎలాన్ మస్క్, ప్రపంచ ప్రఖ్యాత వ్యాపారవేత్త, ఆవిష్కర్త, అమెరికా అధ్యక్ష సలహాదారుగా తన పదవి నుంచి వైదొలగడం ఒక ముఖ్యమైన రాజకీయ సంఘటనగా నిలిచింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ' (డోజ్) శాఖ సారథిగా మస్క్ అందించిన సేవలు, అమెరికా ప్రభుత్వ వ్యవస్థలో సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి.**

## కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా చెప్పని ఈటల

సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలు చేయాలని టెక్నికల్ టీం రిపోర్టుల ఆధారంగా సబ్ కమిటీ సిఫారసు చేసుందని తెలిపారు. ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని ఆ తర్వాత . మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని ఈటల తెలిపారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని.. అందుకే 150 నుంచి 148 కుదించామన్నారు. మూడు బ్యారేజీలు ఎవరి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నారన్న కాళేశ్వరం కమిషన్ మరోసారి అడదడంతో.. క్యాబినెట్ నిర్ణయం తీసుకుందనిచెప్పారు. ప్రాజెక్టు రీ డిజైన్ ఎందుకు చేయాల్సి వచ్చిందో ఈటల చెప్పారు. మహారాష్ట్ర అభ్యంతరం చెప్పడంతో సీఎం కేసీఆర్ సబ్ కమిటీ వేశారని ..హరీష్‌రావు చైర్మన్‌గా సబ్ కమిటీలో నేను, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నామమన్నారు. ఎక్స్‌పర్ట్ కమిటీ, టెక్నికల్ కమిటీ, సబ్ కమిటీ నిర్ణయం మేరకు రీ డిజైన్ జరిగిందని తెలిపారు. రీ డిజైన్ చేయడానికి సబ్ కమిటీ సంతకం చేసిందని తెలిపారు. మూడు బ్యారేజీలు అక్కడ కట్టకూడదని టెక్నికల్ కమిటీ రిపోర్టు ఇచ్చిందా అని కమిషన్ ప్రశ్నించడంతో.. టెక్నికల్ కమిటీ చాలా రిపోర్టులు ఇచ్చాయి.. ఫైనల్‌గా మూడు బ్యారేజీల నిర్మాణం నిర్ణయం క్యాబినెట్ తీసుకుందని స్పష్టం చేశారు. DPR కోసం 597. 45 లక్షలు వ్యాప్కోస్ సంస్థకు ప్రభుత్వం డబ్బులు ఇచ్చిన విషయం తనకు తెలియదన్నారు. డిపిఆర్ అప్రూవల్ సహా అన్ని అనుమతులు క్యాబినెట్లో తీసుకున్నామని నిధుల సమీకరణ, లోన్స్ కోసం కాళేశ్వరం కమిషన్ ఏర్పాటు చేశామన్నారు. ఫైనాన్సు పరిధిలోకి కార్పొరేషన్ రాదని ఈటల తెలిపారు. కార్పొరేషన్ నుంచి నిధులను కలెక్షన్ చేసి లోన్స్ రీపెమంట్ చేయాలని అనుకున్నాంమన్నారు. కానీ కార్పొరేషన్ ద్వారా నిధుల కలెక్షన్ కాలేదన్నారు. నిధుల విడుదల అంతా కార్పొరేషన్ ద్వారానే జరిగాయి ఆర్థిక శాఖకు సంబంధం లేదని తెలిపారు. 2016 తమ్మిడిహట్టి ప్రాజెక్ట్ అంచనా రూ.16,500 కోట్లు.. ఆ తర్వాత తమ్మిడిహట్టి అంచనా రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. రూ.63 వేల కోట్లతో మొదట కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిపాదన పెట్టారు. ఆ తర్వాత కాళేశ్వరం అంచనా రూ.82 వేల కోట్లకు పెరిగిందని.. తుమ్మడిహట్టి ద్వారా నీటి అవసరాలు తీరవని CWC రిపోర్టుతో.. ప్రత్యామ్నాయం చూడాలని ప్రభుత్వం కోరడంతోనే కాళేశ్వరం ఎంపిక జరిగిందన్నారు. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయవద్దు.. విచారణ పూర్తి చేయాలని.. ఇప్పటికే ఏడాదిన్న కాలం వృదా చేశారు...కాంగ్రెస్ ఆరోపిస్తున్నట్టుగా ఎక్కడ అవినీతి జరిగిందో బయటపెట్టాలని ఈటల డిమాండ్ చేశారు.
గంటన్నర పాటు సాగిన విచారణ
మాజీ మంత్రి, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ శుక్రవారం కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. కమిషన్ ముందు 113వ సాక్షిగా ఆయన హాజరయ్యారు. అయితే, తొలుత ఓపెన్ కోర్టులో ఈటల రాజేందర్ తో అంతా నిజమే చెప్తానని ప్రమాణం చేయించిన కమిషన్.. ఆ తరువాత ఆయన్ను 19 ప్రశ్నలు అడిగింది. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ పలు అంశాలకు సంబంధించి ఈటలపై ప్రశ్నల వర్షం కురిపించారు. సుమారు గంటన్నర పాటు కాళేశ్వరం కమిషన్ ఈటలను విచారించింది.

## రైతులు భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ భూ సమస్యలను పరిష్కరించుకోవాలి




- నల్గొండ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, కేతపల్లి డిప్యూటీ తాసిల్దార్ సత్తార్

**జయభేరి, నల్గొండ :**
కేతపల్లి మండలం లోని భీమవరం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి చట్టం పై రైతులకు ప్రజలకు రెవిన్యూ సదస్సును స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం నాడు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా నల్గొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు అనగా వారి భూమికి సర్వే నంబర్లు తప్పుగా ఉండడం ఆన్లైన్లో భూమి నమోదు కాకపోవడం భూమి ఒకరి పేరు మీద ఒకరికి ఉండడం వివిధ రకాల భూ సమస్యలను సులభతరంగా రెవిన్యూ ద్వారా భూభారతి చట్టంలో పొందుపరిచి ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా భూభారతి చట్టం పనిచేస్తుందని ఈ యొక్క అవకాశాన్ని రైతులు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ సత్తార్, పంచాయతీ కార్యదర్శి అనిల్, రెవెన్యూ అధికారులు ఆనంద్, అశ్విని, సంధ్య, విజయ్, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ బడుగుల నరేందర్ యాదవ్, గ్రామపంచాయతీ సిబ్బంది రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే నా కర్తవ్యం





జయభేరి, తుర్కపల్లి, జూన్6 :

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే నా కర్తవ్యం అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం తిరుమల పూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం వచ్చిందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే యాదగిరిగుట్టని మారుస్తానని చెప్పానని అన్నారు. గత ప్రభుత్వం గుట్ట పైన భక్తులకు నిద్రకు అనుమతించలేదని ఉమ్మడి నల్లగొండ జిల్లాను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఎవరు అడ్డుపడిన మోసి ప్రక్షాళన చేసి తీరుతానని, ఎవరు అడ్డుపడిన మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామని అన్నారు. యాదగిరిగుట్ట పైకి ఆటోలను గత ప్రభుత్వం నిషేధించిందని అన్నారు. త్వరలోనే టీటీడీ తరహా యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు ఏర్పాటు చేస్తామని అన్నారు. యాదగిరిగుట్టలో మున్సిపాలిటీ స్థాయిలో విద్యావ్యవస్థ రూపొందిస్తామని, దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ, రావినారాయణరెడ్డి, ఆరుట్ల దంపతులు, కొండ లక్ష్మణ్ బాపూజీ, ఉద్యమకారుల మహనీయుల ప్రాంతమని అన్నారు. 2 లక్షల కోట్లు ఖర్చు పెడితే గంధ మల్ల ఎందుకు పూర్తి కాలేదని అన్నారు .గంగ నర్మదా బిజెపి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తే తెలంగాణలో మోసినది ప్రక్షాళన ఎందుకు చెయ్యడం లేదని అన్నారు. ఎంతో మంది మహనీయులు పుట్టిన జిల్లా ఉమ్మడి నల్లగొండ జిల్లా అని అన్నారు. భారత రాష్ట్ర సమితి దయ్యాల రాజ్యసమితి అని కొరివి దయ్యాలైనా బీమా ఆర్ఎస్ పార్టీ నాయకులను తరిమి కొట్టాల్సిన బాధ్యత నేను తీసుకుంటా ప్రజలు సహకరించాలని అన్నారు ఐదు లక్షల ప్రభుత్వ ఉద్యోగులకు నెలనెలా సరిగ్గా జీతాలు ఇవ్వని గత టిఆర్ఎస్ ప్రభుత్వం విమర్శించడం సిగ్గు చేటని అన్నారు.

బంగారు తెలంగాణను బొందల గడ్డ తెలంగాణగా చేసిన కేసీఆర్ అని అన్నారు వాసాలమర్రి ఆదర్శ గ్రామం చేస్తానని చెప్పి ఇండను పూల గొట్టారని అన్నారు ఫామ్ అవ్వదు కు రోడ్డు వేసుకోవాలని నక్కజిత్తుల వ్యవహారాలు చేసి వాసాల మరి ఇండ్లను పూల కొట్టారని అన్నారు 60 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు గ్రామాలు మునగకుండా గంధ మల్ల ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని అన్నారు కెసిఆర్ చేసిన పాపాలకు మూల్యం చెల్లించుకున్నారని అన్నారు. పాపాలు ఎక్కడికి పోవని, తన వెంటే నీడలా వస్తాయని, పాపాలు చేసినందుకే మాజీ ముఖ్యమంత్రి పరిస్థితి ఈ విధంగా మారిందని అన్నారు. కిందపడి మక్కెలు విరిగాయని, అటు తనను జైలుకు పంపిన, పడగొట్టానని, అతని పని పట్టి కుర్చీని లాక్కున్నానని అన్నారు. మహిళా సంఘాలకు 21 వేల కోట్ల రూపాయలు ఇచ్చామని కోటి మంది ఆడపరచులను కోటీశ్వరులు చేయాలని ముందుకు వెళ్తున్నామని అన్నారు రైతులను రాజు చేయాలనే ప్రయత్నం చేస్తుంటే టిఆర్ఎస్ నాయకుల కడుపు మండి విషం కక్కుతున్నారని అన్నారు దేశంలో కుల గనన చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అన్నారు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కులగనన చేశామని అన్నారు ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ వెళుతుంటే పది సంవత్సరాల పాలన చేసి ఏమి చేయని టిఆర్ఎస్ ప్రభుత్వం దర్శించడం సిగ్గుచేటని అన్నారు పదేళ్లు ఆశీర్వదిస్తే తెలంగాణ రాష్ట్రాన్ని వన్ బిలియన్ డాలర్ ఎకనామిక్ గా తీర్చిదిద్దుతానని అన్నారు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సాక్షిగా ఆశీర్వదిస్తే ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు మొదటగా కెసిఆర్ కూతురు కవిత ప్రశ్నకు సమాధానం చెప్పాలని అన్నారు ఆలేరుకు ఏమి కావాలో చెప్పండి చేస్తా బీర్ల ఐలయ్యను మరో ఆరుసార్లు గెలిపించాలని అన్నారు

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ సోనియా గాంధీ కన్న కలలను తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ సారథ్యంలో ముఖ్యమంత్రి వెనుకబడిన ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడపడానికి తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. ఆలేరు చరిత్ర ఈరోజు సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గర రోజని అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ తో 15 మండలాల రైతుల భూములను సస్య శ్యామలం చేయడం జరుగుతుందని అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ గంధ మల్ల రిజర్వాయర్ను 9.8 టీఎంసీలు, అనంతరం 4.8 టిఎంసిలు, అని చెప్పి కాలం వెళ్లబుచ్చి రైతులను, మండల ప్రజలను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను రాజు చేయాలని ఉద్దేశంతో గంధ మల్ల రిజర్వాయర్ ను 700 కోట్లతో నిర్మించడానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు. పంటలను నిల్వ ఉంచుకోవడానికి 30 కోట్లతో గోదాముల నిర్మాణం, 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, 183 కోట్లతో యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజ్, కొలనుపాక, కాల్వపల్లి బ్రిడ్జిల నిర్మాణానికి 15 కోట్లు, మోటకొండూర్ నూతన మండలంలో తాసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్ల నిర్మాణానికి 15 కోట్లు మంత్రి సారథ్యంలో నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు.

యాదగిరిగుట్టలో పార్కింగ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము ,60 కిలోల బంగారంతో బంగారు తాపడం చేయడం జరిగిందని అన్నారు. తుర్కపల్లి మండలంలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉంటారని మండలంలోని 120 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరుతున్నట్టు తెలిపారు. గుండాల, ఆత్మకూర్ మండలాల్లో నవాబు పేట కాలువ పనులను పూర్తి చేయుటకు నిధులను ప్రభుత్వం అందజేయాలని కోరారు. బొమ్మలరామారం మండలంలో కాలువలు, రోడ్లు నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో మదర్ డైరీ ని పూర్తిగా అప్పుల పాలు చేశారని అన్నారు. మదర్ డైరీ 70 కోట్ల నష్టంలో ఉందని నియోజకవర్గంలో పాడే రైతులను ఆదుకోవడానికి మదర్ డైరీ కి కాపాడుకోవడానికి ప్రభుత్వం నిధులను కేటాయించి ఆదుకోవాలని అన్నారు. బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్లు ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. 16 నెలల్లో ప్రజాపాలన ద్వారా అనేక సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుబంధు, రైతు భరోసా, రైతు బీమా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ఆలేరులో కాంగ్రెస్ గెలిస్తే పక్క రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, ప్రజాపాలన ద్వారా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి అందిస్తున్నారని అన్నారు. రాబోవు జడ్పిటిసి, ఎంపిటీసీ, సర్పంచుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని అన్నారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల జనం అధికంగా ఉన్నారని అందుకోసం ప్రభుత్వం సన్న బియ్యం ప్రకటించడం అర్షనీయదగ్గ విషయమని అన్నారు. ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రిని కలవాలంటే కలవలేకపోయారని, ఈ ప్రభుత్వంలో నేను గెలిచిన నాటి నుండి నేను 36 సార్లు ముఖ్యమంత్రిని కలిశానని, అందుకు నిదర్శనం ఇది ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని నచ్చక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని అన్నారు. పాలన అంటే ఫామ్ హౌస్ లో పడుకొని చేస్తే కాదని ప్రజల్లో ఉండి చేయాలని అన్నారు. 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రాన్ని గత ముఖ్యమంత్రి చేశారని అన్నారు. ఆదాయం గల రాష్ట్రానికి కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే అప్పుల రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. 201418 లో రైతు రుణమాఫీ చేయలేదని, అందుకోసం 21 వేల కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. పాలన చేయాలంటే ప్రగతిభవన్లో కాదు ప్రజా భవన్లో చేయాలని అన్నారు. ప్రజా భవన్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి నిదర్శనం అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి రాబోవు ఐదేళ్లలో అనేక సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నాం సన్నబియ్యం, 500కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్, ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకొచ్చిందని అన్నారు. మరలా మూడున్నర సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు చేస్తుందని అన్నారు.





# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

జయభేరి, గుడిపల్లి :

గుడిపల్లి మండలం జి భీమనపల్లి గ్రామంలో ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిల్లి ఆంజనేయులు అనే రైతు పాల నిమిత్తము దాదాపు లక్ష రూపాయలు ఖరీదు చేసే గేదని మూడు సంవత్సరాల నుంచి పెంచుకుంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో షెడ్డులో కట్టి ఉంచిన గేదె తీగలు కొమ్ములకు చుట్టుకొని కరెంట్ షాక్ తో మృతి చెందింది. జీవనోపాధి కోసం పెంచిన గేదె ఇలా ప్రమాదవశత్తు మరణించటం పట్ల కుటుంబసభ్యులు వేదనకు గురయ్యారు. జీవనోపాధి కోల్పోయిన మా కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని వాళ్లు కోరారు.

# అధ్యాంతం యాదగిరిగుట్ట గురించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి

జయభేరి, తుర్కపల్లి, జూన్ 6 :



తుర్కపల్లి మండలం తిరుమలపురం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి అధ్యంతం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పుణ్యక్షేత్రం గూర్చి ప్రస్తావన చేశారు. గత పాలకులు చేసిన తప్పిదాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన దిద్దుబాటు చర్యలు అభివృద్ధి పనుల గూర్చి వివరిస్తూ తనదైన శైలిలో మాట్లాడి యాదగిరీషుని భక్తుల మన్ననలు పొందారు. యాదగిరిగుట్ట నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం వచ్చిందని, గత ప్రభుత్వం గుట్టపైన భక్తులను నిద్రకు అనుమతించలేదని, ఆటోలను అనుమతించలేదని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో ఆ రెండింటి సమస్యలు పరిష్కరించి భక్తులకు సేవలందించామన్నారు. త్వరలోనే టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట దేవస్థాన బోర్డు ఏర్పాటు చేనున్నట్లు చెప్పారు. యాదగిరిగుట్టలో యూనివర్సిటీ స్థాయిలో విద్యావ్యవస్థ రూపొందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. భక్తుల సహకారంతో స్వర్ణ గోపురం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సాక్షిగా చేసిన హామీలను గత ప్రభుత్వ0 నెరవేర్చకపోవడం వల్లే ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.

యాదగిరిగుట్ట శ్రీ స్వామివారి సాక్షిగా ఆశీర్వదిస్తే ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసి చూపిస్తానని దశాబ్ద కాలం పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఊహించని తీరులో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని ప్రజలకు సీఎం హామీ ఇచ్చారు. శ్రీ స్వామివారి ఆశీర్వాదంతో బీర్ల ఐలయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాదిరిగా ఆరుసార్లు గెలవాలని నూరేళ్లు జీవించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, సీతక్క, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామెల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న, శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ,అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, జెడ్పి సీఈవో శోభారాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, తాసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్, నాయకులు పాల్గొన్నారు.





## అసిస్టెంట్ మేనేజర్ ను శాలువాతో సత్కరించిన ఎండి సజ్జనార్

జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ డిపో సిబ్బంది ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు, నిజాయితీ, మానవత్వంతో విధులు నిర్వహిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు. ఈనెల 2న దేవరకొండ బస్ స్టేషన్ లో ఏపీ రాష్ట్రం మాచర్ల కు చెందిన ఓ ప్రయాణికుడు రూ.30 వేల విలువైన మొబైల్ పోగొట్టుకున్నాడు. బస్ స్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న అందుగుల ముత్తమ్మకు దొరకగా డిపో అధికారులకు అందజేసి నిజాయితీ చాటుకుంది. ఆర్టీసీ సంస్థ ఎండీ సజ్జనార్ స్వీపర్ అందుగుల ముత్తమ్మను, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు ను ప్రత్యేకంగా బస్సు భవన్ కు పిలిపించుకొని శాలువాతో సత్కరించి బహుమతి అందజేశారు. కండక్టర్లు, డ్రైవర్లు, కంట్రోలర్లు, ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరూ నిజాయితీగా వ్యవహరిస్తున్నందుకు ఎండీ సజ్జనార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. విధుల పట్ల క్రమశిక్షణతో పాటు సిబ్బందికి మానవత్వం, నిజాయితీ, సేవా భావం కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు డిపోలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. డిపో పరిధిలో పలువురు ప్రయాణికులు తమ విలువైన ల్యాప్టాప్, నగలు, నగదు, బ్యాగులు, మొబైల్స్, ఇతర వస్తువులు పోగొట్టుకున్న వెంటనే బాధితుల సమాచారం మేరకు విచారణ జరిపి బాధితులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇదంతా సిబ్బంది అందిస్తున్న నిజాయితీ సేవలతోనే సాధ్యమవుతుందని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలే కాకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తూ డిపోకు మంచి పేరు తెస్తున్న సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ దేవరకొండ డిపోను రాష్ట్రంలోనే అన్ని రంగాల్లో మొదటి స్థానంలో నిలపాలని సిబ్బందికి సూచించారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్




జయభేరి, డిండి :

డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తృతీయ బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామ సంస్కృతికి ప్రతి బింబం నాభిశిల ఉత్సవం అని ఆయన అన్నారు.గ్రామ ప్రజలను సంరక్షించే పొలిమేర దేవతలను ఈ సందర్భంగా పూజించు కోవడం శుభదాయకమని అన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ప్రతి రూపం నాభిశిల. వేల సంవత్సరాలుగా గ్రామ నిర్మాణంలో అత్యంత పవిత్రంగా పూజించే ఆది దేవుడి ప్రతి రూపం నాభిశిలని అన్నారు.ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ మ్యాప్ ప్రకారం సర్వే చేసి వార్డుల విభజన చేయాలని వినతి


అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వైస్ చైర్మన్ గండికోట కుమార్



జయభేరి, శామీర్ పేట్, మే 6 :

అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని 9 వార్డ్ అలియాబాద్ వడ్డెర బస్తి, లక్ష్మీ నగర్, గ్లోబల్ సిటీ, డివిఎన్ఆర్, హెచ్ బి ఎల్.. 9వ వార్డ్ గా విభజన చేశారు. అయితే ఆ వార్డులో ఉన్న ఓటర్లు మొత్తం కూడా 19 వార్డ్ లో ఉన్నారు. కాగా విలేజ్ మ్యాప్ ప్రకారం సర్వే చేసి ఏ వార్డుకు సంబంధించిన వ్యక్తులను ఆ వార్డులో చేర్చాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం వైస్ చైర్మన్ గండికోట కుమార్ అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఇక ఒకే ప్రాంతం అయినా అలియాబాద్ వడ్డెర బస్తికి ఆనుకొని ఉన్న ఆనంద్ నగర్ కాలనీని అలియాబాద్ వార్డులో కలపాలని విజ్ఞప్తి చేశారు. అయితే వడ్డెర బస్తి, ఆనంద్ నగర్ కాలనీలు కలిసి ఉంటాయి. వార్డుల విభజనలో భాగంగా ఆనంద్ నగర్ కాలనీ, లాల్ గడి మలక్ పేట్ 16 వార్డులో విలీనం చేశారు. ఆ విధంగా కాకుండా ఆనంద్ నగర్ కాలనీ, వడ్డెర బస్తి, డివిఎన్ఆర్ ఒక వార్డ్ గా చేయాలని ఆయన కోరారు.

## జయశంకర్ బడిబాట కార్యక్రమం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మర్రిచెట్టుతండ దేవరకొండ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కావున విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, బలరాం కార్యదర్శి కీర్తి. అంగన్వాడీ టీచర్ కమల. ఆయా చావలి. గ్రామస్తులు దేశ్య నాయక్, బిచ్య, చంద్రు, పాండు, హరిసింగ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత అంబులెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి

- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జయభేరి, దేవరకొండ :**

ఉచిత అంబులెన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో ఉచిత అంబులెన్స్ ను మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత అంబులెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు. అంబులెన్స్ ఏర్పాటు చేసిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లి పేరుతో ఒక మొక్క నాటాడి

- మొక్కను నాటుతున్న బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి.



**జయభేరి, వర్గల్, జూన్ 06 :**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పదవి కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని వర్గల్ మండల బిజెపి అధ్యక్షుడు బొలిపల్లి తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. కాలుష్య కారకాలను తగ్గించుకుంటూనే చెట్ల పెంపకానికి అందరూ నడుంబిగించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం వర్గల్ మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో మొక్కను నాటారు. పర్యావరణాన్ని కాపాడుతూ క్షేత్రస్థాయిలో ఎంతోమంది పుడమితల్లికి సేవ చేస్తున్నారని, వారందరి నుంచి మనమంతా స్ఫూర్తి పొం దాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ సోషల్ మీడియా ఇంచార్జ్ లకు అండగా ఉంటా

- నీలం మధు ముదిరాజ్



**జయభేరి, గజ్వేల్, జూన్ 06 :**

సిద్దిపేట నియోజవర్గం నంగునూరు మండల ఇంచార్జ్ పిల్లి నరసింహా ముదిరాజు కిడ్నీ స్టోన్ ఆపరేషన్ కావడంతో ఇంటికి వెళ్లి వారి ఆయను పరామర్శించారు. అలాగే ప్రతి NMR సోషల్ మీడియా జిల్లా, నియోజకవర్గ, మండలం, గ్రామ ఇంచార్జ్ కుటుంబలకు అండగా ఉంటాననీ నేత నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ప్రతి కార్యకర్త నీలం మధు ధైర్యంతో ముందుకు సాగాలని వారు కోరారు.

## ప్రతి ఒక్కరు శ్రీశ్రీశ్రీ సీతారాముల శివాలయ ఆంజనేయ స్వామిల ఆశీస్సులు పొందాలని



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలం తెల్దెవరపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల శివాలయ ఆంజనేయ స్వామిల వారి నూతన ఆలయ ప్రారంభోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు ఉన్నారు.

## పాట్నీ నాలా దగ్గర కూల్చివేతలు

**జయభేరి, సికింద్రాబాద్ :**

శుక్రవారం ఉదయమే ప్యాట్నీ నాలా వద్దకు చేరుకున్న హైడ్రా అధికారులు నాలాను ఆనుకొని ఆక్రమణలను తొలగించారు. గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కంటోన్మెంట్ ప్రాంతాన్ని సందర్శించారు. బోర్డు సీఈవో మధుకర్ నాయక్ తో కలసి ప్యాట్నీ నాలా ను ఆనుకొని ఉన్న కట్టడాలను పరిశీలించారు. తరువాత శుక్రవారం కూల్చివేతలు ప్రారంభించారు. హైడ్రా సిబ్బంది జేసీబీలతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. వర్షాకాలంలో వరద వెళ్లేందుకు ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అక్రమ కట్టడాల కూల్చివేతాలని అధికారులు తెలిపారు.

# జగన్ గూడలో రెవెన్యూ సదస్సు

- భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి చట్టం - కలెక్టర్ గౌతమ్

**జయభేరి, శామీర్ పేట్, మే 6 :**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని ఇందులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం మూడుచింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టరు రైతులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన వారి దరఖాస్తులను కలెక్టరు నేరుగా పరిశీలించి వివరంగా వారికి సమాధానాలు ఇచ్చారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన







దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ ధరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును కూడా పరిశీలించిన కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సదస్సులో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింలు, తహసిల్దార్ వెంకట నర్సింహారెడ్డి, రెవెన్యూ సిబ్బంది, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ అఖిలేష్ రెడ్డి,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారంలో మన వాటా సాధించాలి

- కాంగ్రెస్ నాయకులు, NMR అధ్యక్షుడు నీలం మధు ముదిరాజ్..

**జయభేరి, గజ్వేల్, జూన్ 06 :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని చౌటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని మరియు మర్కుక్ మండలంలోని పాములపర్తి గ్రామంలో నిర్మించి ప్రతిష్టించిన శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్ వంటిమామిడి గ్రామంలోని శ్రీ కాశబోయిన బ్రదర్స్ వారి నివాసంలో N,M,R అభిమానులతో మాట్లాడుతూ జాతి ఐక్యతకు ముదిరాజుల కులదేవత శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయాలను నిర్మించుకోవడం వల్ల జాతి ఐక్యతగా ఉంటుందని, అంతేకాకుండా,రాజ్యాధికారంలో మన వాటా పొందే దిశగా మన ఆలోచనలు,మన నిర్మాణం ,మన పోరాటం ఉండాలని ,ఇది నిరంతరము జరిగే ప్రక్రియ అని , అలసిపోకుండా సైనికుల్లాగా మన లక్ష్యం నెరవేరేవరకు పోరాడాలని చెప్పారు.ముదిరాజుల చిరకాల వాంఛ A" గ్రూపు సాధనలో, రాజ్యాధికార దిశలో నిరంతరం జరిగే ముదిరాజుల పోరాటంలో, బహుజన రాజ్యాధికారం పోరాటంలో తన వంతు భాగస్వామ్యం



ఉంటుందని, ఈ పోరాటంలో ఈ లక్ష్యసాధనలో ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ భాగస్వాములు అయినప్పుడే లక్ష్యం సిద్ధిస్తుందని, లక్ష్యసాధన కొరకు ప్రతి ఒక్కరు పోరాటం చేయాల్సిన బాధ్యత ఉండాలన్నారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎం ఆర్ రాష్ట్ర నాయకులు సుంకర బోయిన మహేష్ ముదిరాజ్ గారు ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తల్లారి బిక్షపతి ముదిరాజ్, మేకల కనకయ్య ముదిరాజ్, N,M,R సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ కాశ బోయిన శేఖర్ ముదిరాజ్, బోయిని రాజు ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, సుధాకర్ ముదిరాజ్, నార బోయిన శ్రీనివాస్ ముదిరాజ్, ములుగు మండల అధ్యక్షులు జోగని రవి ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ నిమ్మకాయల గణేష్ ముదిరాజ్, రంజిత్ ముదిరాజ్, దొంతర బోయిన రామకృష్ణ ముదిరాజ్, కాశ బోయిన స్వామి ముదిరాజ్, కాశబోయిన నవీన్ ముదిరాజ్, అజ్జు బాబా,గుంటుకు మహేష్ ముదిరాజ్, లస్కర్ ఆంజనేయులు ముదిరాజ్,శ్రీ శెట్టి బాల నరసింహులు ముదిరాజ్ పాల్గొన్నారు.



## వడ్డెర కులాన్ని బీసీ ఏ లో నుండి తీసివేసి ఎస్టీ జాబితాలో చేర్చాలి

**జయభేరి, దేవరకొండ :**

జై వడ్డెర జై జై వడ్డెర వడ్డెర కులాన్ని బీసీ ఏలో నుండి తీసివేసి ఎస్టీ జాబితాలో చేర్చాలి గత 45 సంవత్సరాల నుండి మా కులం చాలా దీనమైన పరిస్థితిలో జీవనం సాగిస్తున్నాం గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు. స్వర్గీయ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి తరువాత రెండో పర్యాయాలు టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిడ్డలకు మొత్తం ఒక తాటిపై ఉండి నల్లగొండలో ఎన్జీ కాలేజీలో ఆరుసార్లు బహిరంగ సభ ఏర్పాటు చేశాం హైదరాబాదులో రవీంద్ర భారతిలో మూడుసార్లు సభలు పెట్టాం హైదరాబాద్లో వడ్డెర కూడా భవన్ లో నాలుగు సార్లు సభలు పెట్టాం ఈ యొక్క సభలకు మంత్రులను ఎమ్మెల్యేలను కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర నాయకులు ఆహ్వానించారు వచ్చినారు మా యొక్క వడ్డెర కులం రాళ్లు కొట్టుకోవడం కంకర కొట్టుకోవడం ప్రాజెక్టులో పనులు చేయడము ఈ పనులలో అనుకోకుండా ప్రమాదవశాత్తు ఎంతో మంది చనిపోయారు ఏ ప్రభుత్వం చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా గాని వారి పిల్లలకు ఉన్నంత చదువులకు చనిపోయిన కుటుంబాలకు నష్టపరిహారం కానీ ఇవ్వలేదు బహిరంగ సభలకు నాయకుడు వచ్చినారు తప్ప ఎవరు కూడా మిమ్మల్ని ఎస్టిలో చేరుస్తాము అని ఎవరు హామీ ఇవ్వలేరు వచ్చినారు పోయినారు వడ్డెర కులం అంటే అంత చిన్నచూపు చూస్తుండు మా వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి మా కులానికి కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి సరిపడా నిధులు కేటాయించాలి గతంలో పాలించిన ప్రభుత్వాలు ఎవరు పట్టించుకోలేదు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వడ్డెర కులస్తులమంతా ఒక తాటిపై ఆలోచించుకొని సంవత్సరం క్రితం అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన సమస్యలు మొత్తం పూర్తిగా జరుగుతాయి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి మంత్రివర్గ బృందం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు మా యొక్క వడ్డెర కులం బాధని అర్థం చేసుకొని ఈ మధ్యలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో మొట్టమొదటిగా వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి అలా అని తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలి ప్రస్తుతం రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎంపిటిసి ఎన్నికలు జెడ్పిటిసి ఎన్నికలలో కులానికి టికెట్స్ ఇవ్వాలి మాకు కాంగ్రెస్ పార్టీ హిస్టరీ అని 100% నమ్మకం ఉన్నది నమ్మకాన్ని అమ్ము చేసుకోకండి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సంఘం శివరాత్రి ఆయిల్ మల్లు నాయకత్వంలో వారు తీసుకునే ప్రతి నిర్ణయంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర కులస్తులంతా ఆయన వెంట ముందుకు నడుస్తాం దయచేసి బాగా ఆలోచించి ముఖ్యమంత్రి మంత్రివర్గ బృందం ఎమ్మెల్యేలు వడ్డెర కులాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ప్రతి విశ్వాసం నమ్మకంతో విజ్ఞప్తి చేస్తున్నాను అని వడ్డెర సంఘం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ ఒక ప్రకటనలు తెలియజేసినారు.

# మేకిన్ ఇండియాలో మరో అడుగు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 6:**




హైదరాబాద్కు ప్రతిష్టాత్మకమైన పెట్టుబడి వస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' కింద భారత దేశ రక్షణ తయారీ రంగంలో ఓ కీలక ప్రాజెక్టు హైదరాబాద్ లో ఏర్పాటు కావడానికి రంగం సిద్ధమయింది. టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (TASL), ఫ్రెంచ్ ఏరోస్పేస్ దిగ్గజం డస్సాల్ట్ ఏవియేషన్తో నాలుగు కీలకమైన ఉత్పత్తి బదిలీ ఒప్పందాలపై సంతకం చేసింది. ఈ ఒప్పందాలు రాఫెల్ యుద్ధ విమానాల ఫ్యూజ్‌లేజ్ భాగాలను స్థానికంగా తయారు చేయడానికి అవకాశం కల్పిస్తాయి. ఈ విడి భాగాలు ఇప్పటివరకు ఫ్రాన్స్‌లో మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. భారతదేశంలో ఒక ఖచ్చితమైన తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి గణనీయమైన పెట్టుబడిని పెడతామని దసాల్ట్ ఏవియేషన్ ప్రకటించింది. ఇది ప్రపంచ ఏరోస్పేస్ సప్లై చైన్‌లో కీలకంగా మారుతుంది.

ఈ ఒప్పందంలో భాగంగా టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక ఫ్యాక్టరీని నిర్మిస్తుంది. ఈ ప్లాంట్ రాఫెల్ యుద్ధ విమానానికి అవసరం అయిన ఫ్యూజ్‌లేజ్ షెల్‌లతో సహా రాఫెల్ జెట్ ప్రధాన ఫ్యూజ్‌లేజ్ విభాగాలను ఉత్పత్తి చేస్తుంది. ఈ భాగాలు యుద్ధ విమానంలో ప్రధానభాగంగా ఉంటాయి. తేలికైన మన్నికను నిర్ధారిస్తూ, వివిధ వ్యవస్థలను అనుసంధానించే ఫ్రేమ్‌వర్క్‌గా ఈ విడిభాగాలుపనిచేస్తాయి. 2028 ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి ప్రారంభం కానుంది. ఈ ప్లాంట్ నెలకు రెండు పూర్తి ఫ్యూజ్‌లేజ్ యూనిట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది.భారతదేశంలో మా సప్లై చైన్‌ను బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక దశ. భారత రక్షణ పరిశ్రమ రంగంలో కీలకమైన TASLతో సహా మా స్థానిక భాగస్వాముల విస్తరణకు ధన్యవాదాలు" అని దస్సాల్ట్ ప్రకటించింది. హైదరాబాద్ ప్లాంట్ రాఫెల్ విడిభాగాల ఉత్పత్తి రక్షణ రంగ పరిశ్రమల ముఖ చిత్రాన్ని మార్చనుంది. TASL CEO, MD సుకరణ్ సింగ్ భారతదేశ రక్షణ రంగానికి ఒక మైలురాయిగా ఈ ఒప్పందాన్ని అభివర్ణించారు. "భారతదేశ ఏరోస్పేస్ రక్షణ ఉత్పత్తుల ప్రయాణంలో ఈ భాగస్వామ్యం ఒక ముఖ్యమైన అడుగు. భారతదేశంలో పూర్తి రాఫెల్ ఫ్యూజ్‌లేజ్ ఉత్పత్తి టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సామర్థ్యాలపై పెరుగుతున్న నమ్మకాన్ని, డస్సాల్ట్ ఏవియేషన్‌తో మా సహకారం బలాన్ని నమ్ముతోంది. ప్రపంచ వేదికలకు మద్దతు ఇవ్వగల ఆధునిక, బలమైన ఏరో స్పేస్ తయారీ ఎకో సిస్టమ్‌ను స్థాపించడంలో భారతదేశం సాధించిన అద్భుతమైన పురోగతిని కూడా ఇది ప్రతిబింబిస్తుంది" అని సుకరణ్ సింగ్ ప్రకటించారు.

జయభేరి సినిమా
05
07-06-2025
శనివారం
jayabheridaily.com



# అక్కినేని ఇంట పెళ్లిబాజా

అక్కినేని అందగాడు అఖిల్ తన ప్రియురాలు జైనబ్ రవ్జీను 2025 జూన్ 6న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నాగార్జున నివాసంలో వివాహం చేసుకున్నాడు. ఈ వేడుక తెల్లవారుజామున 3 గంటలకు జరిగింది, ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి సినీ ప్రముఖులు హాజరయ్యారు.

అక్కినేని అందగాడు అఖిల్ తన ప్రియురాలు జైనబ్ రవ్జీను 2025 జూన్ 6న హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో నాగార్జున నివాసంలో వివాహం చేసుకున్నాడు. ఈ వేడుక తెల్లవారుజామున 3 గంటలకు జరిగింది, ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి మెగాస్టార్ చిరంజీవి, సురేఖ, రామ్ చరణ్, ఉపాసన, దర్శకుడు ప్రశాంత్ నీల్ వంటి ప్రముఖులు హాజరయ్యారు. జూన్ 8న అన్నపూర్ణ స్టూడియోస్‌లో రిసెప్షన్ జరగనుంది. అఖిల్ పెళ్ళికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జైనబ్ రవ్జీ దిల్లీకి చెందిన థియేటర్ ఆర్టిస్ట్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్. ఆమె తండ్రి జుల్ఫీ రవ్జీ, నాగార్జున కుటుంబంతో స్నేహబంధం కలిగి ఉన్న ప్రముఖ వ్యాపారవేత్త. అఖిల్, జైనబ్ రెండేళ్ల క్రితం పరిచయం నుంచి ప్రేమలో పడ్డారు. ఇరు కుటుంబాల అంగీకారంతో నిశ్చితార్థం జరిగింది (నవంబర్ 26, 2024). అఖిల్ వివాహంతో అక్కినేని అభిమానులు ఆనందంలో తేలిపోతున్నారు. తాజాగా కింగ్ నాగార్జున అఖిల్ పెళ్లి ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఈ ఫోటోలు తతెగ వైరల్ అవుతున్నాయి. అఖిల్ వివాహంకు ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితులు, సినీతారలు వీరి వివాహనికి హాజరయ్యారు. పెళ్లి అనంతరం జరిగిన బరాత్ లో హీరో నాగచైతన్య హుషారుగా పాల్గొన్న ఫోటోస్, వీడియోస్ తెగ వైరలవుతున్నాయి.

# వీరమల్లు.. మళ్లీ వాయిదా!



కొద్దిరోజులుగా ఇండస్ట్రీ సర్కిల్స్‌లో జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ 'హరిహరవీరమల్లు' చిత్రం మరోమారు వాయిదా పడింది. ఈ విషయాన్ని శుక్రవారం చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా ఎం.ఎం.జ్యోతికృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 12న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. గ్రాఫిక్ వర్క్స్‌లో జాప్యం కారణంగా రిలీజ్ వాయిదా పడినట్లు సమాచారం. సినిమాలోని ప్రతీ సన్నివేశాన్ని గొప్పగా తీర్చిదిద్దే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నందున రిలీజ్‌ను వాయిదా వేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. 'కష్టమైనప్పటికీ తప్పనిసరై ఈ నిర్ణయాన్ని తీసుకోవాల్సి వచ్చింది. ఈ చిత్రాన్ని మరింత గొప్పగా మలచాలన్నదే మా ప్రయత్నం. అందుకే కొంత సమయం తీసుకుంటున్నాం. మీ ఎదురుచూపులకు బహుమతిగా అద్భుతమైన చిత్రాన్ని అందిస్తాం. త్వరలో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేస్తాం. కొత్త తేదీని కూడా ప్రకటిస్తాం' అని చిత్రబృందం ప్రకటనలో పేర్కొంది. మొఘల్ కాలం నాటి ఈ కథలో పవన్‌కల్యాణ్.. పెద్దల దగ్గర సంపదను కొల్లగొట్టి పేదలకు పంచే బందిపోటు దొంగ వీరమల్లు పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి సంగీతాన్నందిస్తున్నారు. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జ్ఞానశేఖర్ వీఎస్, మనోజ్ పరమహంస.



# మరో స్టెప్ ముందుకేసి..

అబ్జెక్షన్ ఓవర్ రూల్డ్ అంటున్నారు అనుపమ పరమేశ్వరన్. అయితే ఆమె న్యాయవాదిగా కోర్టులో నిలుచోలేదు. మరి న్యాయ వ్యవస్థతో అనుపమకి పనేంటి? లేటెస్ట్ గా రిలీజ్ అయిన జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళలో అనుపమ మరో స్టెప్ ముందుకేసి నటించారా? మిస్ పరమేశ్వరన్ సంగతులు చూసేద్దాం పదండి.. టిల్లు స్క్వేర్‌తో అనుపమ గ్లామర్ రోల్స్ కి షిఫ్ట్ అయిపోయారనుకునేవారిని కాస్త రిలాక్స్ అవ్వమంటున్నారు ఈ బ్యూటీ. ఒక్కసారి జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ టీజర్ చూడమంటున్నారు. ఇందులో ఆమె పెర్ఫార్మెన్స్ గురించి కొందరు మాట్లాడుకుంటుంటే... అనుపమ టాప్‌లెస్‌గా నటించారా? అనేది మరికొందరు అబ్జర్వర్స్ షురూ చేసిన డిస్కషన్. ఆల్రెడీ ఈ ఏడాది డ్రాగన్‌తో హిట్ అందుకున్నారు అనుపమ పరమేశ్వరన్. ఇప్పుడు కూడా ఫిల్మోగ్రఫీలో అరడజను దాకా సినిమాలున్నాయి. పరదాలో అనుపమ కేరక్టర్ మీద బిగ్ హోప్స్ పెట్టుకున్నారు ఫ్యాన్స్. విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్‌తో చేస్తున్న బైసన్ సినిమా ఎప్పటి నుంచో వార్తల్లో ఉంది. అది కాకుండా పెట్ డిటెక్టివ్, లాక్‌డౌన్ సినిమాలు కూడా అనుపమ ఫిల్మోగ్రఫీలో రిఫ్లెక్ట్ అవుతున్నాయి. తెలుగులో సంపత్ నంది డైరక్షన్‌లో శర్వానంద్ సరసన నటిస్తున్న సినిమాకు మంచి బజ్ క్రియేటైంది. శతమానం భవతి కాంబోని స్క్రీన్స్ మీద చూడ్డానికి మేం రెడీ అంటూ హింట్ ఇస్తున్నారు.



# చంపేందుకే కిల్లర్‌ను మాట్లాడుకున్న

ఆమెకు ప్రపంచవ్యాప్తంగా ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉందంటే అతిశయోక్తి కాదు. నివేదికల ప్రకారం ఆమె ఆస్తులు రూ. 996 కోట్లు. ఆమె మూడు సార్లు వివాహం చేసుకుంది. కానీ ఆ 3 పెళ్లిళ్లు కూడా విఫలమయ్యాయి. 6 మంది పిల్లల తల్లి అయిన ఏంజెలీనా జోలీ 14 సంవత్సరాల తర్వాత ఫ్రాన్స్‌లో జరిగిన కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. 50 ఏళ్ల వయసులోనూ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో రెడ్ కార్పెట్‌పై ర్యాంప్ వాక్ చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 14 ఏళ్ల వయసులోనే సినీరంగంలోకి అడుగుపెట్టిన ఏంజెలీనా.. 1982లో తన తండ్రి దర్శకత్వం వహించిన లుకింగ్ టు గెట్ అవుట్ చిత్రంతో నటిగా మారింది. అందులో ఆమె చైల్డ్ ఆర్టిస్ట్. 1999లో వచ్చిన 'ఇంటర్రప్టెడ్' సినిమాలో తన నటనకు ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. ఇక వ్యక్తిగత జీవితంలో మాత్రం ఎన్నో సవాళ్లు ఎదుర్కొంది. అనేక అడ్డంకులను అధిగమించి ఇప్పుడు ఆస్కార్ అవార్డు గెలుచుకున్న ఏంజెలీనా.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. అయితే ఒక సమయంలో తనను చంపాలని స్వయంగా కాంట్రాక్ట్ కిల్లర్‌ను మాట్లాడుకుందంట. ఈ విషయాన్ని ఆమె గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఆమెకు 20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు ఇలాంటి ఆలోచన చేసిందట.

# రవితేజ సూపర్ హిట్ మూవీ రీ రిలీజ్..




మాస్ మహరాజా రవితేజకి ఈ మధ్య హిట్స్ పడడం లేదు. ఆయన మంచి సక్సెస్ అందించాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ప్రస్తుతం రవితేజ చేతిలో రెండు ప్రాజెక్ట్స్ ఉండగా, ఆ సినిమాలని త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇక ఇదే సమయంలో అభిమానులకి జోష్ అందించడానికి రవితేజ నటించిన సూపర్ హిట్ చిత్రం వెంకీని రీరిలీజ్ చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. 2004లో వచ్చిన ఈ మూవీని జూన్ 14న రీరిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ పేర్కొన్నారు. 4కేలో ఈ మూవీ విడుదల కానుండడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. స్నేహ హీరోయిన్ గా నటించిన ఈ కామెడీ ఎంటర్టైనర్ లో అశుతోష్ రాణా, బ్రహ్మానందం కీలక పాత్రల్లో నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. వెంకీ చిత్రాన్ని 2023 డిసెంబర్‌లో రీరిలీజ్ చేశారు. ఆ సమయంలో మూవీకి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు మరోసారి రీరిలీజ్ చేస్తున్నారు. రవితేజ బ్లాక్ బస్టర్ హిట్ లలో ఒకటైన 'వెంకీ' సినిమాను మరోసారి థియేటర్లో విడుదల చేయాలని ఆయన ఫ్యాన్స్ ఎప్పట్నుంచో పట్టుబడుతున్నారనే ప్రచారం చాలా రోజులుగా సాగుతోంది. ఆ సినిమాలోని కామెడీ సన్నివేశాలు నేటికీ మీమ్స్ ద్వారా ట్రెండింగ్ లో నిలుస్తూనే ఉండడం మనం చూస్తూనే ఉన్నాం. ఆడియెన్స్ కోరిక మేరకు వెంకీ సినిమాని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు.

శ్రీను వైట్ల దర్శకత్వంలో రూపొందిన వెంకీ సినిమా అప్పట్లో కమర్షియల్‌గా మంచి హిట్ ను నమోదు చేసింది. కామెడీ కింగ్స్ రవితేజ, బ్రహ్మానందంల కాంబో సన్నివేశాలు ఈ సినిమాకు పెద్ద అస్సెట్ అని చెప్పవచ్చు. ట్రైన్ ఎపిసోడ్ కూడా నెవర్ బిఫోర్ అన్నట్టు ఉంటుంది. ఈరోజు థియేటర్లలో కూడా ఇదే రిపీట్ అయింది. బ్రహ్మానందం ఎంట్రీ అయితే నెక్స్ట్ లెవెల్ అంతే. ఆయన చెప్పిన ప్రతి డైలాగ్ కంఠస్థం చేశారు అభిమానులు. అది మాత్రమే కాదు.. ట్రైన్ ఎపిసోడ్‌లో వేణుమాధవ్ పాడే పాటలు, రవితేజ ఎనర్జీ అంతా థియేటర్లలో మార్మోగిపోవడం ఖాయం.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com